## పాఠశాలలు భవిష్యత్తుకు పునాదులు

**చీమకుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఉత్తమ సమాజం ఉన్నత ఆలోచనలకు పునాదులు పాఠశాలలని జెడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. చీమకుర్తిలోని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ 19వ వార్షికోత్సవ వేడుకలు కొత్త సినిమా హాలు సెంటరు వద్ద శనివారం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. కార్యక్రమానికి సామాజిక కార్యకర్త, లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ అధ్యక్షత వహించగా, బూచేపల్లి వెంకాయమ్మ తో పాటు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముఖ్యఅతిథి బూచేపల్లి మాట్లాడుతూ ఆటలతో పాటలతో, నైతిక విలువలతో పిల్లలను భవిష్యత్తు తరాలకు ఉత్తమ పౌరులుగా అందించాలని కోరారు. పాఠశాలను చిన్న స్థాయి నుంచి ఉత్తమ విద్య సంస్థగా తయారు చేయడంలో ముత్యాల ప్రసాద్ ఎంతో శ్రమించారని ప్రశంసించారు. ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ పాఠశాలలు ఆధునిక దేవాలయాలని అన్నారు. గురువే దైవంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. పిల్లలను పాఠ్యాంశాల పట్ల కష్టంతో కాకుండా ఇష్టంతో చదివేలా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమాల్లో మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద రావు, పారిశ్రామికవేత్త చలువాది నారాయణ, జనసేన నాయకులు కందుకూరి బాబు, తాతినేని రాము, అవిశినేని వెంకన్న, లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చలువాది పార్థసారథి, చలువాది రమేష్, మాజీ సర్పంచ్ రావూరి అంకారావు, బొడ్డు ఆంజనేయులు, టిడిపి నాయకులు నర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. వందలాది సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఆటపాటల్లో విజేతలకు బహుమతులు అందించారు. ముఖ్య అతిథులైన బూచేపల్లి, బిఎన్ విజయకుమార్, డాక్టర్ బి జవహర్ లకు విద్యాసంస్థల ప్రతినిధి ముత్యాల ప్రసాద్ జ్ఞాపికలను అందించారు.

## ఘనంగా ఎస్ఎస్ఎన్‌లో వార్షికోత్సవ వేడుకలు..

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉత్సాహ భరితమైన వాతావరణం లో వేడుకలు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ యల్లటూరి రామకృష్ణ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది



కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి దారిచూపె పవిత్రమైన సాధనమని, ఈ వేదిక విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఒక మంచి అవకాశం అని, విద్యార్థులారా మీ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని కష్టపడి సాధించి క్రమశిక్షణ, పట్టుదల, నిథివిలువలు మీ విజయానికి మార్గదర్శకాలు కావాలని, భవిష్యత్ లో మీరు ఉన్నత స్థానాలను చేరుకొని కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాక్షించారు. కళాశాలలో విద్య, క్రీడ, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థినివిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ. రాజేంద్ర బాబు, బి శ్యామల పీ నీలిమ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛను

**జె. పంగులూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ భరోసా పింఛన్లే నిరుపేదలకు ఆదరణతో అండగా ఉంటుందని మాజీ జడ్పిటిసి సభ్యుడు కుక్కపల్లి పద్మ ఏడుకొండలు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో మండలంలోని ముప్పవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు కుక్క పల్లి పద్మ ఏడుకొండలు, మండల స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు ఇంటింటికి వెళ్లి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల డిజిటల్ అసిస్టెంట్ అంజలి, మహిళా కానిస్టేబుల్ అనంతలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ రమ్య , వీఆర్వో సుబ్బారావు, అద్దంకి ఎస్సీ సెల్అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు, బూత్ కన్వీనర్ లు గరిమిడి రాఘవ, రజినేష మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల నాగేశ్వరరావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ వ్యాపారి నోటి దూలతో... ఇబ్బందుల్లో అధికారులు, డీలర్లు

**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గంలో రేషన్ బియ్యం వ్యాపారి ప్రవర్తనతో అధికారులు, డీలర్లు ఏడాదిగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. రేషన్ బియ్యం డీలర్లు ద్వారా కొనుగోలు చేసి చాటుమాటుగా నిల్వ చేసుకొని మిల్లులకు తరలిస్తున్న ఆ వ్యాపారి నోటి దూలతో అందరి మనోభావాలు దెబ్బతింటున్నాయి. సాధారణంగా ఏ ప్రభుత్వ అధికారంలో ఉంటే ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉంటూ పార్టీకి అనుకూలంగా పని చేసిన నాయకులు, రేషన్ డీలర్లుగా వ్యవహారిస్తుంటారు. ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించే ఈ డీలర్లు, ఆ వ్యాపారి అనుచిత వ్యాఖ్యలతో అవమానభావనకు గురవుతున్నారని సమాచారం. డీలర్లను మాత్రమే కాకుండా రెవెన్యూ అధికారులపైనా, ఆ వ్యాపారి దురుసుగా మాట్లాడుతూ ఉన్నాడని, ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతం అవుతున్నార గగ్గోలు పెడుతున్నట్లు తెలిసింది. ఈ అంశాన్ని గతంలోనే స్థానిక ప్రజా ప్రతినిధి దృష్టికి తీసుకెళ్లినా పెద్ద మార్పు జరగలేదని చెబుతున్నారు. మేము ప్రజలతో ప్రభుత్వంతో పని చేస్తున్న వాళ్లం. రేషన్ వ్యాపారి దురుసైన ప్రవర్తనతో మాకు అవమానం తలెత్తుతోంది. ఇక సహించం అని కొందరు రేషన్ డీలర్లు స్పష్టం చేస్తామని చర్చించుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు కూడా వ్యాపారి నోటి దూలతో విసిగిపోయి, తలలు పట్టుకుంటున్న స్థితి ఏర్పడింది. త్వరలోనే ఆ వ్యాపారి ప్రవర్తనపై ముక్కుతాడు వేయాలని లేకుంటే భరించలేమని రేషన్ డీలర్లు కలిసినప్పుడల్లా చర్చించుకోవడం కొసమెరుపు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి అభినందన సభ

**ఉలవపాడు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



మండల విద్యాశాఖ సహకారంతో కరేడు కాంప్లెక్స్ నందు ఐదవ తరగతి విద్యార్థులకు ఈనెల 24వ తేదీన నిర్వహించిన మండల స్థాయి ప్రతిభ పోటీలలో తృతీయ స్థానంలో బహుమతి పొందిన చాకిచెర్ల శ్రీశ్రీ నగర్ గ్రామానికి చెందిన తాటితోటి సుచిత్రకు శనివారం చాకిచెర్ల శ్రీ శ్రీ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి మురళీమోహన్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భం గా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ తాటి తోటి సురేష్ మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పోటీలలో మా పాఠశాల విద్యార్థినికి మండలంలో మూడవ స్థానం రావడం శుభ పరిణామం అన్నారు .ఈ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి మంచి భవిష్యత్తు పొందాలన్నారు. క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యాబోధన చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు ఇరువురిని గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,తాటి తోటి రవికుమార్ , ద న్యాసి మధుబాబు .టిడిపి మండల కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, అల్లాడి చిన్నయ్య ,స్థానిక ఉపాధ్యాయులు సుదర్శి భాస్కరరావు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లావాసికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

**మార్కాపురం, ప్రభాతవార్త**



పోలీస్ శాఖకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక అత్యుత్త మ సేవా పథకం జిల్లావాసికి లభించింది. జిల్లాలోని సోమశిల కు చెందిన వేలమూరి శ్రీరామ్ కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఫర్ ది ఔట్ స్టాండింగ్ ఇన్ ఇంటలిజెన్స్ ఇన్ 2025 పురస్కారం సాధించారు. ప్రకాశం జిల్లా ఇంటెలిజెన్స్ విభాగంలో ఆర్ఐఓ.. జోనల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న శ్రీరామ్ పోలీస్ శాఖలోనే కానిస్టేబుల్ గా పని చేసిన కృష్ణమూర్తి వరలక్ష్మి కుమారుడు. కలువాయి, సోమశిల, ల్లూరులలో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన కానిస్టేబుల్ గా ప్రస్థానం మొదలుపెట్టారు. గ్రేహౌండ్స్ లో ప్రతిభ చూపి సివిల్ ఎస్సైగా ఎంపికైన శ్రీరామ్ ప్రకాశం జిల్లాలోని దోర్నాల, మార్టూరు, కందుకూరు, చీరాల రూరల్, చీమకుర్తి తదితర ప్రాంతాలలో పనిచేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన ఆయన పొదిలి, దర్శి, కందుకూరు తదితర ప్రాంతాలతో పాటు అదే జిల్లాలో విజిలెన్స్.. ఇంటెలిజెన్స్ విభాగాల్లో పనిచేశారు. రాష్ట్రస్థాయిలో సంచలనం సృష్టించిన పలు కేసులను ఛేదించి శ్రీరామ్ ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ పురస్కారానికి ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## పులికొండలో పెన్షన్ల పంపిణీ

**చీమకుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

చీమకుర్తి మండలం పులికొండ గ్రామంలో లబ్ధిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముదివర్తి రాధాకృష్ణమూర్తి పంపిణీ చేశారు. లబ్ధిదారుల నివాసాలకు శనివారం నేరుగా టిడిపి నాయకులతో కలిసి వెళ్లి పెన్షన్లను వారికి అందజేశారు.

# ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని 23వ డివిజన్ గానుగ పాలెం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక్క రోజు ముందుగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ.32.5వేల కోట్లు పేదలకు ఖర్చు చేస్తున్నాం. పేదల కళ్ళలో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వం ఆశయం, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఉడా చైర్మన్ షేక్ రియాజ్, కమీషనర్ వెంకటేశ్వరరావు, నగర టీడీపీ అధ్యక్షులు బండారు మదన్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# గుడ్లూరు తహసిల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

- *ఏసీబీ వలలో గుడ్లూరు వీఆర్‌వో*
- *మామూళ్లకోసం విసిగిస్తున్న రెవిన్యూ అధికారులు*
- *ఏసీబీ వైపు చూస్తున్న అర్జీదారులు*

**కందుకూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కందుకూరు డివిజన్‌లో రెవిన్యూలీలలపై ప్రజలు విసిగెత్తిపోయారు. డివిజన్ కేంద్రమైన కందుకూరుతోపాటు గుడ్లూర్లు, వలేటి వారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు మండలాలలో పలువురు రెవిన్యూ సిబ్బంది పైసలు లేనిదే పనులు చేయడంలేదు. పలువురు అర్జీదారులును ప్రాపర్టీ సర్టిఫికెట్ జననమరణ ధృవపత్రాలు క్యాస్ట్, ఆదాయం ధృవపత్రాలతోపాటు వివిధ భూసమస్యలపై కార్యాలయంల చుట్టూ నెలలతరబడి తిప్పుతున్నారు. అదేమంటే పనులు చేయకుండా కొర్రీలు వేస్తున్నారు. ప్రధానంగా పలువురు సిబ్బంది, వీఆర్వోలు ఉన్నతాధికారుల పేర్లు చెప్పి మామూళ్ల



వసూలుచేస్తున్నారు. దీంతో ప్రజలు విసిగెత్తిపోతున్నారు. కొందరైతే పనులుకోసం రావడమే మానేశారు. మరికొందరు జిల్లా కేంద్రాలకు తిరుగుతున్నారు. మరికొందరు ఏసీబీ అధికారులు చుట్టూతిరుగుతున్నారు. ఇందులో బాగంగా కందుకూరికి చెందిన ఓ వ్యక్తి ఇదేవనిలో ఉన్నారు. గుడ్లూరుకి చెందిన ఆర్ మాదవరెడ్డి జుడిషయల్ అవసర నిమిత్తం ప్రాపర్టీ సర్టిఫికెట్‌కోసం గుడ్లూరు తహసిల్దార్ కార్యాలయంకు ధరఖాస్తుచేశారు. గుడ్లూరు సచివాలయం వీఆర్వో చలమారెడ్డిని తనకు సదరు ధృవపత్రం ఇప్పించాలని తిరిగారు. ఇందుకోసం ఈయన రూ.20వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో ఆయన ఈయన మామూళ్లను భరించలేక ఏసీబీ ఆధికారులును ఆశ్రయించారు. ఇందుకోసం పక్కాప్లాన్ చేసుకున్నారు. ఈనేపద్యంలో శనివారం ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు సీఐ విజయకుమార్‌లు కాపుకాశారు. బాదితుడు గుడ్లూరులోని ఓ వస్త్రదుకాణంలో 20వేలు లంచం ఇస్తుండగా రెడ్‌హెండెడ్‌గా పట్టుకున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అదేబాటను పలువురు పయనిస్తున్నారు.

## బాలినేనిపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే దామచర్ల

- *చుట్టంచూపుగా వచ్చిమాట్లాడడం కాడు..ఒంగోలు నిలబడి మాట్లాడు..*
- *78 కోట్లతో అభివృద్ధి చేసా..నీ చేసిన అభివృద్ధి చూపించు..*

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఎక్కడో హైదరాబాద్‌లో కాదు ఉండి మాట్లాడితే కుదరదు.. ఒంగోలులో ఉండి తప్పుజరిగితే మాట్లాడు అంతే కాని నీవ్వు చుట్టంచూపుగా వచ్చి ఎదేదో మాట్లాడిపోతే ఊరుకోమని మాజీ మంత్రి బాలినేనిపై ఎమ్మెల్యే దామచర్ల మండిపడ్డారు. బాలినేని తనపై చేసిన ఆరోపణలపై శనివారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి 19 నెలల కాలంలో సుమారు 78 కోట్ల మేర అభివృద్ధిచేశానని, వారి 5ఏళ్ళ పాలనలో అభివృద్ధి ఏంజరిగిందో ప్రజలందరికి తెలుసునని, అందుకే నన్ను రికార్డుస్థాయిలో గెలిపించి, నిన్ను ఘోరంగా ఓడించారన్నారు. ఇక మబ్బిపెట్టే మాటలు ప్రజలు వినరన్నారు. నువ్వు మంత్రిగా, ఎమ్మెల్యేగా అభివృద్ధి చేసింది లేకపోగా నీ హయాంలో నువ్వుచేసిన భూకబ్జాలపై సిట్ ఏర్పాటుచేశామన్నారు. ప్రతి ఏటా మా పుట్టినరోజు సందర్భంగా ఆకాశరామన్న లేఖలురాయడం వాటిని ప్రచారం చేయడం, నీ లేఖల వెనుక నీ హస్తం అందరికి తెలుసునన్నారు. లేఖలు రాసిన వారిని అరెస్టుచేస్తే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిచే పోలీసులకు ఫోన్‌లు చేయించుకున్న మాట నిజంకాదాఅని ప్రశ్నించారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న అభివృద్ధి పనులుచేస్తుంటే నాకు పేరు వస్తుందని, నీ నీచ రాజకీయాలు మానుకోవాలన్నారు. గంజాయి బారి నుండి రక్షించి, భూకబ్జాల నుండి ప్రజలను రక్షించామన్నారు. ఒంగోలు ప్రజలు ప్రశాంతంగా నివసిస్తున్నారన్నారు. మెప్మా అవినీతిపై ఇప్పటికే మంత్రి నారాయణను కలిసి విచారణ చేసి దోషులను శిక్షించాలని తాను వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. విజిలెన్సు విచారణ కొందరిని తొలగించినట్లు తెలిపారు. పూర్తిగా విచారణ జరుగుతుందన్నారు. నీ కుమారుడు చేసిన భూదందాలు, కబ్జాలు, అవినీతి భాగోతాలు ప్రజలకు తెలుసునన్నారు. ఒంగోలులో త్వరలో పట్టాలుఇస్తామని, అంతేకాని ఖాళీ స్థలంలో ఇళ్ళు వేసి భూకబ్జాలకు పాల్పడితే ఊరుకోమన్నారు. ట్రంక్‌రోడ్డును అభివృద్ధి చేస్తే మార్పు వస్తుందని, వ్యాపారులను ఒప్పించి నేను ముందుకు వెళుతుంటే నువ్వువారితే కోర్టులో దావాలు వేయిస్తున్నారన్నారు. నువ్వు ఒంగోలులో ఒక్కపనిచేయవు..మేము చేస్తే వాటిని అడ్డుకుంటావన్నారు. ఇప్పటికైనా బుద్ధితెచ్చుకుని ఒంగోలు అభివృద్ధికి తోడ్డాటుఅందించు.. అంతేకాని అభివృద్ధిని అడ్డుకుంటే ఒంగోలు నియోజకవర్గంలో చరిత్రహీనుడిగా నిలిచిపోతావని ఎమ్మెల్యే అన్నారు.

## రైజ్‌లో అంబరాన్ని అంటిన రైజ్ ఫ్యూజన్

**ఒంగోలు, ప్రభాతవార్త**



స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ విద్యా సంస్థలలో నేడు రైజ్ ఫ్యూజన్ ఫెస్ట్ ఆఖరి రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సహంగా ముగిసినట్లు సెక్రటరీ కరెస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలియజేశారు. ఫెస్ట్ ఆఖరి రోజున ఫైనల్ రౌండ్ కి వచ్చిన టీమ్స్‌కి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన టీం లకు విన్నర్‌లుగా ప్రకటించి వారికి ప్రశంసా పత్రం మరియు కప్ ని ఇవ్వడం జరిగింది అని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమము మూడవ



రోజున పోటీలలో గెలిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు, వివరాలు కబడ్డీ మెన్ విభాగములో మోహన్ బాబు యూనివర్సిటీ తిరుపతి వారికీ ప్రధమ బహుమతి, కబడ్డీ ఉమెన్ విభాగాములో ప్రధమ స్థానము సాంటాన్స్ చీరాల కళాశాల, ద్వితీయ స్థానములో రైజ్ కృష్ణ సాయి సాయి ప్రకాశం గ్రూప్, ఖోఖో విభాగములో ప్రధమ బహుమతి విజ్ఞాన్ నీరులా, గుంటూరు, ద్వితీయస్థానం, రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్, వాలీబాల్ ప్రధమ బహుమతి సాంటాన్స్ చీరాల, బాస్కెట్ బాల్ ప్రధమ బహుమతి మోహన్ బాబు యూనివర్సిటీ తిరుపతి, వారు విజేతలుగా నిలిచినట్లు కళాశాల రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక తెలియజేసారు. ఈ కార్యక్రమము ముగింపు సందర్భముగా ప్రముఖ సినీగాయని మంగ్లీ విచ్చేసి వారి ఆటపాటలతో అందరిని అలరించారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బియన్ విజయకుమార్, దామచర్ల సత్యా. షేక్ రియాజ్ విచ్చేసారు. కళాశాల చైర్మెన్ శిద్దా వెంకటేశ్వర రావు, శిద్దా సూర్య కుమారి, కళాశాల చైర్మెన్ ఇస్కాల రంగమన్నార్, కళాశాల ట్రజరర్ శిద్దా భరత్, రాగా చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## ఒంగోలు బస్టాండ్‌ను పరిశీలించిన కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో పార్కింగ్, పారిశుధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శనివారం బస్టాండ్‌ను ఆయన పరిశీలించారు. ప్రాంగణం మొత్తం కలియతిరిగి అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. ఈ బస్టాండ్‌కు ఉన్న రద్దీ, టాయిలెట్ల ఏర్పాట్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు పార్కింగ్ సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం కావడంతో ఆ స్థాయికి తగినట్లుగా అవసరమైన టాయిలెట్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పార్కింగ్, పారిశుధ్యంపై మరింత దృష్టి సారించాలన్నారు. ఈ దిశగా వారం రోజుల్లోగా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా గణనీయమైన మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ, డీఎం శ్రీనివాసరావు, ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఫణి కుమార్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు ఉన్నారు.

## ఏపీ కొత్త సిఎస్‌గా.. ప్రకాశం జిల్లా వాసి.!

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



పీ చీఫ్ సెక్రెటరీగా సాయిప్రసాద్ నేడు బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన ఆయన 1991 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన అధికారి. తన సర్వీసులో కీలకపోస్టులలో పని చేశారు. 2024 జూన్ నుంచి జలవనరుల శాఖ కార్యదర్శిగా.. 2025 జనవరి నుంచి సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. 201924 మధ్య ఏపీ సోలార్ కార్పొరేషన్ సీఎండీగా కూడా పనిచేశారు.

## గాంధీ ఈటెక్నో స్కూల్లో సైన్స్‌డే వేడుకలు...

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



అబ్బుర పరిచిన విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు తిలకించిన కరస్పాండెంట్ అళ్ళ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రంగకుమార్ నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న గాంధీ ఈటెక్నో స్కూల్లో శనివారం సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి పర్యవేక్షణలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ను కరస్పాండెంట్ అళ్ళ శ్రీనివాసరెడ్డితో ఖిడాక్టర్ రంగ కుమార్లు తిలకరించారు. విద్యార్థులతో ఇరువురు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు తయారీ విధానం, పని తీరును విద్యార్థినీ, విద్యార్థులు వారికి వివరించారు.



ఈ సందర్భంగా వైద్యులు రంగ కుమార్ మాట్లాడుతూ సైన్స్ ప్రాజెక్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తుందన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్న బంగారు భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి మాట్లాడుతూ విద్యార్థులు చేసిన పలు సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఆలోచింప చేశాయన్నారు. విద్యార్థి దశ నుండే సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బంగారు భవిష్యత్తుకు పునాదులు టెక్నాలజీపైనే ఆధారపడి ఉందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిరునాళ్ళ శోభను సంతరించుకున్న సింగరకొండ

- *లాంఛనంగా ప్రారంభమైన తిరునాళ్ళ ఉత్సవం*
- *రేపే ప్రధాన తిరునాళ్ళ*









**అద్దంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీలక్ష్మీనరసింహాస్వామి, శ్రీప్రసన్నాంజనేయస్వామి వార్ల 71వ వార్షిక తిరునాళ్ళ నేపద్యంలో సింగరకొండ పాలెం, పంచాయతీ పరిధిలోని సింగరకొండ దేవస్థానాల పరిసరాలు, తిరునాళ్ళ శోభను సంతరించుకున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాతోపాటు, గుంటూరు, నెల్లూరు, ఉమ్మతి జిల్లాలనుండి భక్తులు ఈ తిరునాళ్ళ పెద్ద ఎత్తున తరలివస్తారు. ఈ తిరునాళ్ళ ఉత్సవం, మూడు రోజులపాటు జరుగుతుంది. అందులో భాగంగా శనివారం తిరునాళ్ళ ఉత్సవాన్ని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెండు ఆలయాలలో స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలలో పాల్గొన్నారు. దీనితో తిరునాళ్ళ ఉత్సవం లాంఛనంగా ప్రారంభమైయింది. ప్రధానంగా మార్చి 2వ తేది తిరునాళ్ళ ప్రధాన మహోత్సవం జరగనున్నది. అందుకుగాను ఆయా దేవస్థానాల అధికారులు, పాలకమండళ్ళ ఆధ్వర్యంలో, ప్రభుత్వ పరిధిలోని ఆయా శాఖల ఆధ్వర్యంలో తిరునాళ్ళ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రధాన ఉత్సవం రోజున విద్యుత్ ప్రభలు, ప్రత్యేక ఆకర్షణంగా నిలువనున్నాయి. తిరునాళ్ళ సందర్భంగా 7 విద్యుత్ ప్రభల ఏర్పాటుకు అధికారుల అనుమతిలను ప్రభల నిర్వహకులు కోరియున్నారు. భక్తులను ఆహ్వానిస్తూ రెండు పాలకమండళ్ళు ప్రత్యేక ఆహ్వాన పత్రికలను అందజేయడం జరిగింది. అదే విధంగా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇక రెండు ఆలయాలను విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. రెండు దేవాలయాల పరిసరాలు, విద్యుత్ దీపాలతో భక్తుల రాకపోకలకు వినియోగించే, మెట్ల మార్గం, రోడ్డు మార్గాలకు విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేశారు. ఇక తిరునాళ్ళలవుండే జైయింట్ వీల్స్, ఆటబొమ్మలు, తదితర దుకాణాలు, ఇప్పటికే పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. తిరునాళ్ళ ఉత్సవానికి సుమారు 3లక్షలకు పైగా భక్తులు రానున్నట్లు అంచనా. అయితే సింగరకొండలో ఆయా సామాజిక వర్గాల అన్నదాన సత్రాలు, తిరునాళ్ళ రోజు ఉదయం నుండి మరొసటిరోజు ఉదయం వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఇక తిరునాళ్ళలో ఎటువంటి అవంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 650మందికి పైగా పోలీస్ సిబ్బందిని విధులలో నియమించారు. ఇక మంచినీరు, శానిటేషన్, రాకపోకలకు ఆర్‌టిసి, ఆలయాలలో దర్శనం కోసం భక్తులకు ఆసౌకర్యం కలగకుండా బారికేట్లు, వైద్యసదుపాయాలు, త్రాగునీరు, తదితర వసతులను ఏర్పాటు చేశారు.

## పులి బ్రదర్స్ సహకారంతో కళ సంతరించుకున్న పాఠశాల

**సీఎస్‌పురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పులి బ్రదర్స్ సహకారంతో గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల కొత్త కళను సంతరించుకుంది. ముండ్లపాడు మోడల్ ప్రైమరీ పాఠశాల భవనం గోడలు పాతబడి కళావిహీనంగా ఉండేది. దీంతో గత వైసీపీ ప్రభుత్వంలో నాడు నేడు పథకం కింద ఈ పాఠశాలను ఎంపిక చేశారు. కానీ అరకొర పనులు చేసి వదిలేశారు. పాఠశాల పరిస్థితిని గమనించిన గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పులి వెంకట కొండారెడ్డి కుమారులు పులి రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డిలు గ్రామంలోని పాఠశాలకు రంగులు వేయించారు. దీంతో పాఠశాల కొత్త కళను సంతరించుకుంది. పాఠశాలకు రంగులు వేయించిన దాతలకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జనగణనతో పాటు కులగణన జరగాలి

### - అది చారిత్రాత్మకంగా నిలవాలి - రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు

**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**




యర్రగొండపాలెం బీసీ సంక్షేమసంఘం కార్యకర్తల సమావేశం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశనశంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీల జనాభా ఖచ్చితంగా తేల్చేందుకు ఈ సారి కేంద్రం చేపడుతున్న జనగణన ఫార్మేట్‌లో ప్రతి వ్యక్తి కులంతో పాటు ఓబీసీ కాలమ్ కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపడతామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని, హామీని విస్మరిస్తే మాత్రం ఆనాటి మండల ఉద్యమాన్ని మించి దేశం సమరశీల పోరాటాలతో రావణకాష్టమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నుల శ్రీను, యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, జనరల్ సెక్రటరీ బట్టపోతుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, గౌరవ అధ్యక్షులు బంగ్లా సుబ్బయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



యర్రగొండపాలెంలో ప్రపంచ టైలర్స్ దినోత్సవం వేడుకలను టైలర్ షాపు యజమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టైలర్ సంక్షేమ సంఘం నాయకులు షేక్ మస్తాన్ వలి పాల్గొని టైలర్స్ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. టైలర్స్ అందూ కలిసి టైలర్ల జెండాను ఆవిష్కరించుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టైలర్ల వృత్తి పైన ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోకూరి సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు గుంటూరి వెంకటాచారి, గౌరవ అధ్యక్షులు షేక్ మహమ్మద్ సాహెబ్, కార్యదర్శి షేక్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, షేక్ కాశిం, మాజీ అధ్యక్షులు ఒర్సు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, షేక్ సుభాని, మహిళా టైలర్లు, షేక్ నాసర్ బి, అంజలి, నాగలక్ష్మి, శంకరమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముద్రలో సైన్స్‌డేలో పాల్గొన్న ఎంఈఓలు

**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**




యర్రగొండపాలెం పట్టణంలోని ముద్ర హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి మండల విద్యాధికారులు ఆంజనేయులు, మల్లూ నాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ సర్‌సీవీ రామన్ కాంతిపై పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని సీవీ రామన్ సేవలు వెలకట్టలేమని కొనియాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లు నాయక్, పాఠశాల చైర్మన్ శనగ సుబ్బారెడ్డి, డైరక్టర్ శనగ నాగార్జునరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శనగ నారాయణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భేటీ

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నిర్వహించిన ఒంగోలు పార్లమెంట్ పరిధిలో జరిగిన నియోజక వర్గాల సమీక్షా సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాల గురించి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి చర్చించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, జిల్లాలోని శాసనసభ్యులు పాల్గొన్నారు.

### నేడు గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం జరిగే వైద్య శిబిరం ఏర్పాట్లను దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగ్‌లు శనివారం పరిశీలించారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు.

**సేవలు అందించే వైద్య బృందం :**

డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఎంఎస్ జనరల్ సర్జన్, డాక్టర్ ఏవీ రామలింగారెడ్డి ఆప్తమాలజీ, డాక్టర్ లలిత్ సాగర్ యూరాలజీ, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గైనకాలజీ, డాక్టర్ శ్రీరామినేని సుధీర్ న్యూరాలజీ, డాక్టర్ శ్రీరామినేని హిందూజ ఎండోక్రైనాలజీ, డాక్టర్ కొనికినేని బ్రహ్మేశ్వరరావు ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ యెనిగండ్ల మధుసూదన్‌రావు ఈఎన్‌టీ, డాక్టర్ బాజీబాబు శాఖమూరి, కార్డియాలజీ, డాక్టర్ బోరుగడ్డ ప్రదీప్ విజయ్ కుమార్, జనరల్ సర్జన్, డాక్టర్ ఏలూరి శ్రీహర్షవర్ధన్ యూరాలజీ, డాక్టర్ రామచంద్ బండ్ల డెంటల్ సర్జన్, డాక్టర్ మిరియాల మాధురి, గైనకాలజీ, డాక్టర్ దేవరకొండ గీతాంజలి చిన్న పిల్లల వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## జమ్మలమడక వద్ద గుండ్లకమ్మ నదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి

**ముండ్లమూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**




మండలంలోని జమ్మలమడక వద్ద గుండ్లకమ్మ నదిపై బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సీపీఎం ప్రతినిధి బృందం గుండ్లకమ్మ నది మీద నిర్మాణంలో ఆగిపోయిన బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లుగా వివిధ కారణాలతోటి బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయి ఉన్నాయని అన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో దర్శి- నరసరావుపేట ప్రయాణ దూరం చాలా తగ్గుతుందని, దాదాపు 30 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. సీపీఎం ముండ్లమూరు మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బోడపాటి హనుమంతరావు, గంగినేని సత్యనారాయణ, పంటా ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, బొమ్మతోటి రాజారమేష్, పి.సుబ్బారావు, ఎస్‌కే మీరావలి, మేకల పున్నారావు, కృష్ణ, పి.రామాంజనేయులు, వి.శ్రీను పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**సింగరాయకొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ శ్రీకృష్ణ రోడ్డులో శనివారం ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పంపిణీ ని ప్రకాశం జిల్లా టీడీపీ న్యాయవిభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఒక్కొక్కరికి నాలుగువేల రూపాయలు పెన్షన్ అందజేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సన్నెబోయిన వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ రామయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా పెన్షన్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**





దర్శి పట్టణంలో 17వ వార్డులో ఒక రోజు ముందుగా శనివారం ఉదయం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా అందజేశారు. వారితో పాటు టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు ఉన్నారు. పెన్షన్లు పంపిణీ సందర్భంగా ప్రతి అవ్వా ప్రతి తాత వితంతులలో ఆనందాన్ని చూసి మురిసిపోయారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారం భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రతి ఇంటికి పెన్షన్ అందిస్తున్నా, ఇచ్చిన మాట ప్రకారం వెలుగొండ ప్రాజెక్టుని దర్శి ప్రాంతానికి అనుసంధానం చేసి దొనకొండను సస్యశ్యామలం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ఆమె వివరించారు. తదుపరి ఆ వార్డులో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే అక్కడ ఉన్న దర్శి ఇన్‌ఛార్జి మున్సిపల్ కమీషనర్ శ్రీరామ్ మూర్తికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, వార్డు కౌన్సిలర్లు వాలిబాబు, నారపుశెట్టి ధనలక్ష్మి, పసుపులేటి శేషమ్మ, దత్తాత్రేయ, ఇత్తడి సునీత- దినకర్ రాంగిరి, వీసీ రెడ్డి, వార్డు అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు గొర్రె స్వూరెడ్డి, వెలుగొండారెడ్డి, సానే సుబ్బయ్య, కర్ణా శ్రీను, వాసు, తిరుపతిరావు, సుబ్బారెడ్డి, గురునాథం, రామిరెడ్డి, బాలకృష్ణ, అంకయ్య, కూటమి శ్రేణులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం

### - టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగ సాయి యాదవ్

**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం లక్ష్యంగా అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు వరమని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్పా రంగ సాయి యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని ఉమ్మనపల్లి గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనలో అన్ని రంగాలను అభివృద్ధి చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి ప్రజలు ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు అదే విధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక కృషితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించి ఆదర్శంగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, ఫించన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి

**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



నెలనెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీతో కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందే శనివారం మండలంలోని హనుమంతపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పింఛన్ నగదును పంపిణీ చేశారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా వృద్దులు బలహీనులు, వితంతువులు, వికలాంగుల కష్టాలను తగ్గించడానికి ప్రతి నెల కూటమి ప్రభుత్వం పింఛన్‌ను పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్వర్ణ వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే

**వెలిగండ్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**





శనివారం ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల టీడీపీ నాయకులు ఎర్రబోయిన నాగూర్‌యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ కార్యాలయంలో జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన ఫ్యాన్లు, కుర్చీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫ్యాన్లు, కుర్చీలను అందజేశారు. అనంతరం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగలు, కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన గింజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం ద్వారా మద్దతు ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ రమణ మహాలక్ష్మమ్మ, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, ఏవో శిల్ప, సీడీపీవో, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

### - ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్ పండుగ

### - గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు - పాఠశాల ఏలూరి ఆకస్మిక తనిఖీ

### - 50 ఏళ్ల విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### - పంచాయతీ కార్యాలయం, సీసీ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి

### - లక్కవరంలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

**మార్టూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మార్చి 1 ఆదివారం రావడంతో, ఒక రోజు ముందుగానే శనివారం నిర్వహించడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని తెలిపారు. మార్టూరు మండలం లక్కవరం గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడి పెన్షన్ ద్వారా వారికి కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందన్నారు. లక్కవరం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసిన గ్రామ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. లక్కవరం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నేలకు తాకే విద్యుత్ లైన్లు, వంగిన స్తంభాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దీనిపై దృష్టి సారించి రూ.75 లక్షల వ్యయంతో 195 కొత్త కరెంటు స్తంభాలు , కొత్త వైరింగ్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అదనంగా 100 వాట్స్ సామర్థ్యం గల 2 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసి గ్రామానికి నూతన కాంతులు తెచ్చామని చెప్పారు. గ్రామంలో ఆర్టీఎస్ స్కీం కింద ఏర్పాటు చేసిన నూతన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.32 లక్షలతో నిర్మాణం జరుగుతున్న నూతన పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి భవనం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఐక్యతతోనే గ్రామ సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అన్నారు. లక్కవరం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అని స్పష్టం చేశారు. అనంతరం పింఛన్ లబ్దిదారులకు ఎమ్మెల్యే ఏలూరి పింఛన్లను పంపిణీ చేశారు. ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తెలుగు మహాసభలు

**ఒంగోలు కల్చరల్ ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, కిమ్స్ మెడికల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో రెండు రోజులపాటు జరిగిన ముడవ తెలుగు ప్రపంచ మహాసభలు శనివారం ఘనంగా ప్రారంభమైనాయి. కళాశాల అధిపతి చైతన్య రాజు నిర్వాహకులుగా వ్యవహరించారు. ప్రారంభ సభలో ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అమలాపురం, ముమ్మిడివరం మండపేట శాసనసభ్యులు ఏ.ఆనందరావు, దాట్ల బుచ్చిరాజు, సత్యనారాయణ చాగంటి కోటేశ్వరరావు, డాక్టర్ గరికపాటి నరసింహారావు, తనికెళ్ల భరణి, పాల్గొన్నారు. వారు తమ ప్రసంగాలలో తెలుగు భాషని అభివృద్ధి చేసుకోవాలంటే, ప్రభుత్వపరంగా ప్రజల పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా వివిధ కళారూపాల ప్రదర్శన జరిగింది. ఇందులో భాగంగా వివిధ వేదికలపై, అష్టావధానము, సాహిత్య సదస్సులు, కవి సమ్మేళనాలు జరిగాయి. ఇందులో ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన ఒంగోలుకు చెందిన ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్, సాహితీవేత్త నెమ్మాని సీతారామమూర్తి తదితరులు పాల్గొని కవితలు వినిపించారు. వారిని నిర్వాహక కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు .

## తౌషిక్ మృతి కేసులో జాప్యం లేకుండా దోషులను శిక్షించాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్

### - బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### - గుర్తింపు లేని నవోదయ కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా మంత్రులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలి

### - న్యాయం జరిగేంత వరకు బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**సింగరాయకొండ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**





విద్యార్థి తౌషిక్ మృతి కేసు లో జాప్యం లేకుండా బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సింగరాయకొండలోని సరస్వతి కళ్యాణ మండపంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో అనుమానాస్పద స్థితిలో తౌశిక్ మృతి పై తల్లిదండ్రులును పూర్వ పరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఈశ్వరయ్య శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గంలో బాలుడు మృతి చెంది 14 రోజులు గడుస్తున్నా ఇక్కడ మంత్రి గాని ఇంచార్జ్ మంత్రి గాని కనీసం కూడా స్పందించకుండా అసెంబ్లీ లో మాట్లాడుకుంటున్నారని, వారు తక్షణమే స్పందించి దోషులను రక్షించకుండా, కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ ఘటన లో కాసులకు పాల్పడి నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్య శాఖ అధికారులు, పోలీసులు ను వెంటనే విధులు నుండి తప్పించాలని సిపిఐ తరుపున ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. హ్యాంగర్ ఎత్తు బాలుడి ఎత్తుకు రెండు ఇంచులు తక్కువగా ఉండటంతో ఇది ఆత్మహత్య కాదనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఘటన లో ఐపీసీ 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి యాజమాన్యానికి చెందిన రమణారెడ్డి, బాబ్జి, చైతన్య రెడ్డి లను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇద్దరు మహిళల ప్రమేయం కూడా ఉండొచ్చనే అనుమానంతో యాజమాన్యంలోని ప్రతిఒక్కరిని పూర్తిస్థాయిలో విచారించాలని అన్నారు. సింగరాయకొండ పోలీసులు పెద్ద మొత్తంలో నగదు తీసుకొని కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తూ, 14 రోజులు గడిచినా ఎటువంటి పురోగతి లేకపోవడం దారుణమని విమర్శించారు. స్థానిక అధికారుల బదులు పక్క జిల్లా పోలీస్ అధికారులతో దర్యాప్తు చేయాలని, జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని సూచించారు. గుర్తింపు లేని పాఠశాల, కోచింగ్ సెంటర్‌ను తక్షణమే మూసివేయాలని, పర్యవేక్షణలో విఫలమైన విద్యాశాఖ అధికారులను, కేసులో దోషులను కాపాడుతున్న పోలీసులు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. న్యాయం జరగని పక్షంలో విజయవాడలో పెద్ద ఎత్తున బాధితులుతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు మిరియం శ్రీనివాసులు, సిపిఐ నాయకులు కే.వీరారెడ్డి ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశానికి మాక్ టెస్ట్

**సింగరాయకొండ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**



మండలంలోని బింగినపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులకు శనివారం మాక్ టెస్ట్ నిర్వహించారు. ఆదివారం జరగనున్న గురుకుల ప్రవేశ పరీక్ష విధానంపై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమాన్ని న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ టెస్ట్‌లో ప్రశ్నాపత్ర రూపకల్పన, సమయ నిర్వహణ, ఓఎంఆర్ షీట్ నింపే విధానంపై విద్యార్థులకు వివరణ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య పరీక్ష హాల్‌లో పాటించాల్సిన నియమాలు వివరించారు. సమాధానం తెలియని ప్రశ్నలకు ఎలిమినేషన్ పద్ధతిలో ఎలా ఎంపిక చేయాలో సూచించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షరాసి తమ సన్నద్ధతను మెరుగుపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. మాలిరావు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్లతో పేదలకు భరోసా

**తాళ్లూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**



సామాజిక పింఛన్‌తో పేదలకు భరోసా లభిస్తుందని. అర్హులైన ప్రతి లబ్ధిదారుడుకి ప్రతి నెల 1వ తేదీన ఇవ్వడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టీడీపీ నాయకులు కైపు రామ కోటిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపాలెంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఆయన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు క్రమం తప్పకుండా ఒకటో తేదీనే అందిస్తున్నట్టు చెప్పారు. కొన్ని సమయాల్లో 1వ తేది ఆది వారం వచ్చిన సందర్భాల్లో ముందురోజే పింఛన్లు పం పిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెలలో కూడా ఒక రోజు ముందుగానే పింఛన్లు అందిస్తుండటంతో అవ్వా తాతల కళ్లల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. పలు గ్రామాల్లో కూటమి నాయకులు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.

# రోశయ్య సేవలు ఆదర్శనీయం



**తాళ్లూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

ఎన్ఎస్పీ లస్కర్ మెట్టెల రోశయ్య సేవలు ఆదర్శనీయమని అని చీమకుర్తి డీఈ గిరి బాబు అన్నారు. నాగార్జున సాగర్ కాలువ( ఎన్ఎస్పీ ) కరవది మేజర్‌లోని నాగంబొట్లపాలెం లస్కర్‌గా పనిచేస్తున్న మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన రోశయ్య శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా చీమకుర్తిలోని సబ్‌డివిజన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. డీఈ గిరిబాబు, జేఈలు, వర్క్‌ఇన్స్పెక్టర్లు, రైతులు పాల్గొని శాలువాలు కప్పి, పూలమాలతో సత్కరించారు. నిబద్ధత కలిగిన వ్యక్తిరోశయ్య అని అన్నారు. శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**లింగసముద్రం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల భరోసా కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో పేద ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మార్చి 1వ తేదీన పంపిణీ చేయాల్సి ఉండగా ఆదివారం సెలవు కారణంగా ముందుగా ఫిబ్రవరి 28న శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సచివాలయ సిబ్బంది లబ్దిదారులు ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెన్షన్ల నగదును ఒకటో తేదీ లోపు ఇవ్వాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, పంపిణీ కోసం ఏడాదికి రూ.32.5 వేల కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీఓ కట్టా శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఎం.మాధవరావు, మండల టీడీపీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, మండల ప్రధాన కార్యదర్శి అడపా రంగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

7_7.qxd 3/1/2026 12:23 AM Page 1



# సైన్స్ జీవన మార్గదర్శకం

**- డైరెక్టర్ పెనుగొండ భువన సింధుజ**

**- విజ్ఞాన వేదికగా మారిన కమలా హైస్కూల్ ప్రాంగణం**

**- సైన్స్‌మోడల్స్‌తో మెరిసిన విద్యార్థులు ఆకట్టుకున్న ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు**



**మార్కాపురం, ఫిబ్రవరి 28,ప్రభాతవార**

తర్లుపాడు రోడ్‌లోని కమలా హైస్కూల్ (సీబీ ఎస్ ఈ), జవహర్ నగర్‌లో గల కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు శనివారం సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లోశాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, పరిశోధనా తత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్కూల్స్ ప్రాంగణాలను విజ్ఞాన వేదికగా మార్చింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కమల విద్యాసంస్థల డైరెక్టర్ పెనుగొండ పవన్ భువన సింధుజ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ అనేది కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే శక్తి అని, చిన్న వయస్సులోనే విజ్ఞానంపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలు సాధించవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డా స్వరూప్ రంజన్,ఎం పి పుల్లయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించడం, పరిశీలించడం, ప్రయోగాలు చేయడం ద్వారా నిజమైన జ్ఞానం సంపాదిస్తారని వారు పేర్కొన్నారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్స్, ప్రయోగ ప్రదర్శనలు, ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరలో ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులకు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలి : జేసీ శ్రీనివాసులు



**మార్కాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పకడ్బందీగా అందేలా అధికారులు కృషి చేయాలని పి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్, అన్నారు. శనివారం తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరం గ్రామంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా పింఛన్ పంపిణీ సక్రమంగా జరుగుతున్నదా లేదా అనే విషయాన్ని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై కూడా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారైన ఓ వృద్ధురాలు తన భర్త మృతి చెంది నాలుగేళ్లు గడిచినా తన పేరుపై భూమి ఇంకా నమోదు కాలేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన జాయింట్ కలెక్టర్, సమస్యను పరిశీలించి ఆమె పేరుపై భూమిని ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నమోదు చేయాలని అక్కడే ఉన్న వీఆర్వోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**- విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే లక్ష్యం**



**మార్కాపురం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో ఫిబ్రవర్తి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జ్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డి ప్రసన్న కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ శాస్త్రవేత్తల కృషి వల్లే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించి సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు అందించాలని సూచించారు. రీసెర్చ్ సెంటర్ కోఆర్డినేటర్ వై. సునీత ఫార్మసీ రంగంలో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించగా, కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ పరిశోధనా పత్రాలు సమర్పించిన విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసీ ఇన్‌చార్జ్ ఎస్‌డి ముజీబ్, అధ్యాపకులు మరియు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర పాత్రను తెలియజేయడం లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్ దాస్ నాయక్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఏ ఆది నారాయణ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను వివరించి, ఇలాంటి ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ఐ సురేంద్ర, కోఆర్డినేటర్ వీరాంజనేయులు, డీన్ శ్రీనివాసులు, ఏడీ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మొత్తంగా మార్కాపురంలో నిర్వహించిన ఈ జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడంలో, పరిశోధనల వైపు ఆసక్తిని రేకెత్తించడంలో విజయవంతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు.

## వేట్లపాలెం ఘటనపై డా. ఏలూరి దిగ్భ్రాంతి



**మార్కాపురం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గోదావరి కాలువ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించడాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తి స్థాయి దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## శాస్త్ర సాంకేతికత ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలి



**రాచర్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

విద్యార్థులు శాస్త్ర సాంకేతికత ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలి మండల విద్యాశాఖ అధికారి వి.గిరిధరశర్మ అన్నారు. మండల కేంద్రమైన రాచర్ల ఆదర్శ పాఠశాల/ కళాశాలలో పాఠశాల సిబ్బంది శనివారం సైన్స్ డే వేడుకలు నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు వారి మేధస్సుతో తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను ఆయన పరిశీలించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28 న భారత శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని,అందుకు రామన్ కు నోబెల్ బహుమతి లభించింది అన్నారు. సైన్స్ డే అంటే జాతీయ విజ్ఞాన దినోత్సవం అని దీని ముఖ్య ఉద్దేశం శాస్త్రంపై అవగాహన పెంచడం విద్యార్థుల్లో విజ్ఞాన ఆసక్తిని కనబరచాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి మురళి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న భక్తులు



**రాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండలంలోని జెపి చెరువు సమీపంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులచేత ఆలయ అర్చకులు పూజలు చేయించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. భక్తుల దర్శనానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**వాయిదా పడిన ఐటమ్‌లకు వేలంపాటలు :**

ఆలయంలో వ్యాపార విక్రయాలకు సంబంధించి వాయిదా పడిన కాఫీ, టీ, టిఫిన్, ఐస్ క్రీమ్ ఈ రెండు ఐటమ్‌లకు శనివారం వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలంపాటల్లో రెండింటిపై రూ.7వేలు అధిక ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య, చైర్మన్ ఎస్ నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, పాలకమండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గిద్దలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండలంలో ఆర్‌డిఎస్ఎస్ పనులు జరుగుతున్న దృష్ట్యా మండలంలోని కృష్ణంశెట్టి పల్లె సబ్ స్టేషన్ పరిధిలోని కృష్ణంశెట్టి పల్లె టౌన్, దిగువమెట్ట ఫీడర్లు అత్యవసర నేడు ఆదివారం, సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ముండ్లపాడు సెక్షన్ అధికారి తెలిపారు. కృష్ణంశెట్టి పల్లె టౌన్, దిగువమెట్ట, దిగువమెట్ట తండా, ప్రతాప రెడ్డి కాలనీ గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ సరఫరా, గృహ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కావున గ్రామ ప్రజలు గమనించి సహకరించగలరని కోరారు.

## విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**- గీతాంజలిలో సైన్స్‌డే కార్యక్రమంలో కరస్పాండెంట్ పోలా సుబ్బారెడ్డి**



**గిద్దలూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

శాస్త్రవేత్తల కృషి వలన దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని, విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకొని సమాజంలోని సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు అందించాలని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పోలా వెంకట సుబ్బారెడ్డి సూచించారు. జాతీయ సైన్స్‌డే సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని క్రిష్ణాథియేటర్ సమీపంలోగల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు వారి మేధస్సుతో తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28న భారత శాస్త్రవేత్త సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని, అందుకు రామన్‌కు నోబెల్ బహుమతి లభించింది అన్నారు. సైన్స్ డే అంటే జాతీయ విజ్ఞాన దినోత్సవం అని, దీని ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో శాస్త్రంపై అవగాహన, విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివపురం శ్రీనివాసులు, సైన్స్ ఉపాధ్యాయుడు రాజేష్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు సతీష్, బ్రహ్మం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో టైలర్స్‌డే ర్యాలీ



**గిద్దలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

జాతీయ టైలర్స్ డే సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని టౌన్ టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పొట్టి శ్రీరాములు సెంటరుకు చేరుకొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, ఫ్రెండ్స్ టైలర్, షేక్ వలీ భాష, రోశయ్య, రాజా టైలర్, షేక్ బషీర్, రమణ, ప్రసాదు, కుమారి, తదితర దర్జీ సోదరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## కంభంలో శనగలు, కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**కంభం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కంభం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డి.200 పరిధిలో ఏపీ మార్కెట్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై శనగలు, కందులు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు న్యాయమైన ధరలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుల శ్రమను గుర్తించి శ్రమకు తగిన ఫలితాన్ని అందించాలన్నదే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా ప్రాంతీయ రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కంభం సహకార సంఘం చైర్మన్ కేతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనగలు ,కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతులకు ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాదిని వేసిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**- రూ.19 కోట్లతో శివారు ప్రాంతాలకు తాగునీరు - టెండర్లు పూర్తి - త్వరలో పనులు ప్రారంభం**



**కందుకూరు ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

కందుకూరు మున్సిపల్ పరిధిలోని శివారు గ్రామాలకి రూ.19కోట్లతో తాగునీటి సరఫరా చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా ఇందుకు అవసరమైన టెండరు ప్రక్రియ పూర్తయిందన్నారు.త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం ఆయన పట్టణంలోని పోతురాజుమిట్ట ప్రాంతంలో సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక టీడీపీ కార్యకర్తలు ఆయనను ఘనంగా స్వాగతించారు.25మంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పింఛన్ల నగదును అందజేశారు. మార్చి 1వతేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి రూ.250లు చొప్పున మాత్రమే పెంచారన్నారు.కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ.1000లు పెంచినట్లు తెలిపారు. దివ్యాంగులు పింఛన్ రూ.3వేలు నుంచి రూ.15వేలకు పెంచిన ఘనత తమదే అన్నారు.అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల సవారిలాగా చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు.వైసీపీ విమర్శలు చూస్తుంటే ఈ సారి 11సీట్లు కూడా రావని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చంద్రబాబు పాలన ముందు వైసీపీ కుట్రలు,కుయుక్తులు సాగవన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న జక్కుల మల్లికార్జునను ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, సీనియర్ తెదేపా నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు,ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, పోకూరి రాంబాబు,చదలవాడ కొండయ్య,షేక్ రూబీ,వడ్డేళ్ళ రవిచంద్ర,కల్లూరి శైలజ,పువ్వాడి మౌనిక, మోసంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో సచివాలయం ఆకస్మిక తనిఖీ

**- సిబ్బందిపై మండిపడ్డ ఎమ్మెల్యే**



**కందుకూరు ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

కందుకూరు పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలోని 9వ స్వర్ణవార్డు సచివాలయంను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మిక తనిఖీచేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు.ఎవరెవరు ఏ విధుల్లోకి వెళ్లారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ సిబ్బందిపై తీవ్రంగా మండిపడ్డారు.సచివాలయ సిబ్బంది పనితీరుపై స్థానికుల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్టిఫికెట్లు, ఇతర పనులకోసం వచ్చిన వారికి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఏమిటని ప్రశ్నించారు.సమయపాలన కూడా పాటించడం లేదన్నారు.ప్రతిఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని,లేకుంటే వెళ్లిపోవాలని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.మరోసారి ప్రజల నుంచి ఫిర్యాదులు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, కోటపూరి శ్రీను, మోసంగి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పాలూరు జెడ్పీ హైస్కూలులో సైన్స్ దినోత్సవం



**కందుకూరు ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

నోబెల్ బహుమతి గ్రహీత,భారతరత్న సర్ సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మంచి శాస్త్రవేత్తలుగా మారాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డా॥ మాలకొండరాజు విద్యార్థులకు సూచించారు. ప్రకృతే విజ్ఞానశాస్త్రానికి మూలమని ఆయన అన్నారు.శనివారం మండలంలోని పాలూరు ఉన్నతపాఠశాలలో జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తొలుత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం కల్లగుంట మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోనే అంతా ఉందని, దానిని ఛేదించడముతోపాటు రోజూ నిర్వహిస్తున్న దైనందిన కార్యక్రమాలన్నీ సైన్సే అని వ్యాఖ్యానించారు.విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకుసాగాలని సూచించారు.పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు నరసింహారావు మాట్లాడుతూ సీవీరామన్ గారు రామన్ ఎఫెక్ట్ ని కనిపెట్టిన సందర్భంగా భారతప్రభుత్వం ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న సైన్సు దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా మంచి సైంటిస్టులుగ ఎదగాలని కోరారు. సభానంతరం సైన్సు దినోత్సవ సందర్భంగా ప్రాజెక్టుల రూపకల్పనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గోవిందరెడ్డితోపాటు ఉపాధ్యాయులు రమణయ్య,మల్లికార్జునరావు, సుబ్బారావు, కోటేశ్వరరావు ,సుప్రియ,శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేవీ ప్రసాద్‌కు పలువురు నాయకుల నివాళి



**పుల్లలచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

పుల్లలచెరువు వైఎస్సార్‌సీపీ కార్యకర్త కేవీ ప్రసాద్ పెద్దకర్మ శనివారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. దోమకాల వెంకటేశ్వర్లు రూ.10వేలు, రఘు రూ.10వేలు, సత్తిరెడ్డి రూ.10వేలు, దినేష్ రూ.5వేలు చొప్పున మొత్తం రూ.35వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం కన్వీనర్ ముసలారెడ్డి, మలపాల సర్పంచ్ రమణారెడ్డి, కోటి, వెంకటేశ్వర్లు, కంచర్ల ఏడుకొండలు, దినేష్, అంజి, ముజీబ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సులో మహిళలకు అవమానం

**- బస్సులో నుండి మహిళలను బలవంతంగా దింపేసిన డ్రైవర్**



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)కి చెందిన అద్దంకి డిపో బస్సులో మహిళలపై సోమవారం మార్కాపురం బస్టాండ్‌లో జరిగిన అనుచిత ఘటన స్థానికంగా కలకలం రేపింది. మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో శ్రీశైలం వెళ్లేందుకు నలుగురు మహిళలు బస్సులో ఎక్కి కూర్చున్న సమయంలో, డ్రైవర్ అకస్మాత్తుగా బస్సు నుంచి దిగమని బలవంతంగా దింపివేశాడని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వారు బస్సు దిగిన అనంతరం కూడా డ్రైవర్ బస్సును కదిలిస్తూ హారన్ కొడుతూ వెకిలి చేష్టలు చేశాడని, దీంతో తాము తీవ్ర మానసిక వేదనకు గురయ్యామని మహిళలు తెలిపారు. ప్రయాణికులతో నిండిన బస్టాండ్‌లో ఈ ఘటన చోటుచేసుకోవడం పట్ల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది తమ గౌరవానికి భంగం కలిగించిందని తీవ్ర ఆవేదన చెందారు. ఈ సంఘటనపై వెంటనే స్పందించిన మహిళలు, జరిగిన విషయాలను వివరంగా రాతపూర్వకంగా నమోదు చేసి బస్టాండ్ కౌంటర్లోని ఆర్టీసీ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. బాధ్యులైన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత, ముఖ్యంగా మహిళల గౌరవ రక్షణ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం వహించకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి తక్షణ విచారణ చేపట్టి న్యాయం చేయాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

## ఏపీచీఫ్ సెక్రటరీగా నాగులుప్పలపాడు మండలం వాసి



**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సీఎస్ కే.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్ సాయి ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 29వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన సాయి ప్రసాద్.. శనివారం ఉదయం 11.30గంటలకు నూతన సీఎస్‌గా సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కీలక పదవులు నిర్వహించారు. 2024జూన్ నుంచి జలవనరుల శాఖ కార్యదర్శిగా 2025 జనవరి నుంచి ముఖ్యమంత్రి ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019-24 మధ్య కాలంలో ఆయన ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధన శాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీపీఎల్‌గా వ్యవహరించారు.

## పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం

**- యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం చింతలగ్రహారం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో ఆర్థిక భరోసా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ అందుతుందని, ఒక వేళ ఒకటో తేదీ సెలవు అయితే ముందు రోజే పింఛన్ పొందడం తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే జరుగుతుందని లబ్దిదారులు ఆనందోత్సవాలతో చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం అనంతరం చింతల అగ్రహారంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు టెంకాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ కన్వీనర్ షేక్ మాబు, మాజీ కన్వీనర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏరువా మల్లిఖార్జునరెడ్డి, టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, గుండారెడ్డి వెంగళ్‌రెడ్డి, ఇరికనని దేవయ్య, ఈదర మల్లయ్య, అన్నపురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తుల కాశీరాం, రావెళ్ల సత్యనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్లో నేషనల్ సైన్స్‌డే వేడుకలు



**వేటపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భారత ప్రఖ్యాత శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత సీవీరామన్‌కు పూలతో ఘనంగా నివాళులర్పించారు. గత వారం రోజుల నుండి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను ఉత్సాహంగా ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులందరికి తాము తయారు చేసిన ప్రాజెక్టుల గురించి వివరంగా తెలియజేశారు. రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, మల్టీ జనరేటింగ్ ఎలక్ట్రిసిటీ, రాకెట్ లాంచింగ్, బల్బ్ బ్లో ఫ్రొం సాల్ట్ వాటర్, ఎయిర్ ప్యూరిఫైర్, ఆనియన్ ఫీల్, ఎలక్ట్రిక్ డ్రోన్, అగ్ని పర్వత విస్పోటనం, హైడ్రాలిక్ లిఫ్ట్ మొదలైన ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శింపగా తరగతులు వారీగా ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేశారు. అత్యుత్తమ సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించిన సిరివల్లి మొహిసీన, షణ్ముఖ ప్రియ, సుహానా, నాగచైతన్య, సుధా నాగశ్రీ, శ్రీకా, అజిత్, పూర్ణ చంద్రరావు, హనీ కీర్తన, కేతన, పూజితలను ఉపాధ్యాయులు అభినందించారు. విశ్రాంత టీచర్ ఏ.సురేంద్ర, ఏవీ సుబ్బారావు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సోమవారం విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఎంతో ఉత్సాహంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగకరమైన ప్రాజెక్టులను తయారు చేసిన విద్యార్థులను టీచర్స్ అభినందించారు.

## ఏఎంఆర్ అక్రమ వసూళ్ల పర్వంలో అధికారుల వాటా ఎంత..?

**- ధాన్యం రైతుల దగ్గర అక్రమ వసూళ్లు**

**- సొంత ఇంటికి ఇసుక తోలుకున్న కపం కట్టాల్సిందే..?**

**- అధికారుల అండదండలు మెండుగానే అంటున్న ఏఎంఆర్ యాజమాన్యం**

**- ప్రతి గ్రామంలో మొబైల్ కలెక్షన్ సెంటర్లు, సుదర్శన చక్రం అంటున్న ఏఎంఆర్, చెత్తబుట్టలో వేసుకోండి అంటున్న అధికారులు**

**- పేదవాడి ఇంటి కల కలలలోనైనా..? :**







**చీరాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఏఎంఆర్ కనుసన్నాల్లో అధికారుల, అనధికారుల వాటా ఎంతో..? కానీ బిల్లులు కట్టండి అంటుంది ఎవరు..? కట్టిస్తుంది ఎవ్వరు... ఎవరెవరి వాటా ఎంత..? చీరాల నియోజకవర్గం అనగానే రాష్ట్రంలోనే వివాదాల్లో ఉన్న నియోజకవర్గాల్లో చీరాల, పర్చూరు నియోజకవర్గాలు ముందంజలో ఉంటాయి అనడంలో అతిశయోక్తి లేదు. పర్మిషన్ ఉంది అంటూ ధాన్యం తరలిస్తున్న పేద బిక్కి రైతుల దగ్గర ట్రాక్టర్‌కు రూ.100ల నుండి రూ.350 రూపాయల వరకు ఇసుక పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించిన రైతులకు ట్రాక్టర్‌కు కాగితాలు ఉన్నాయా..? రోడ్డు ట్యాక్స్ ఉందా..? ట్రక్కు బుక్కు ఉందా..? అంటూ ఆర్‌టీఓకు పట్టిస్తామని బెదిరింపులకు దిగుతున్నారు అని రైతులు వాపోతున్నారు. ఏకంగా ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని కార్లమీద బోర్డులు పెట్టుకుని మరీ రాత్రింబవళ్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక పేరుతో అక్రమ వసూళ్లకు బెదిరింపులకు పాల్పడుతూ రౌడీ మూకలతో దందా నడుపుతున్న ఏఎంఆర్ గుండాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా గట్టి భద్రత కల్పిస్తున్న అధికారుల వాటా ఎంత..?

**పర్మిషన్ ఉన్నట్లేనా..? :**

గత సంవత్సరం ప్రకాశం జిల్లాలో సాధారణ ఇసుక తరలిస్తున్న వాహనాలకు నామమాత్రపు సీనరేజ్ వసూళ్ల కోసం టెండర్ దక్కించుకున్న ఏఎంఆర్ సంస్థకు బాపట్ల జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికారులకు ముడుపులు ముట్టచెప్పి అక్రమ వసూళ్లకు తెరలేపారు అనేది నగ్న సత్యం. కానీ బాపట్ల జిల్లాలో చీరాల, ఈపురుపాలెం, వేటపాలెం, పందిళ్లపల్లి, కడవకుదురు, చిన్నగంజాంతో పాటు అనేక ప్రాంతాల్లో అనధికారికంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ వసూళ్ల చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు ఉండంతో ఆంతర్యం ఏమిటో తేటతెల్లమవుతుంది.ఎమ్మార్ యాజమాన్యం దోచుకో దాచుకో అనే నినాదంతో వ్యవహరిస్తున్న ఎంఆర్ యాజమాన్యం పట్ల, యాజమాన్యానికి సహకరిస్తున్నఅధికారుల వాటా ఎంత ప్రజా నాయకుల వాటా ఎంత అధికార అనధికార, రాజకీయ ప్రభుత్వ యంత్రాంగాల కళ్లకు నోట్ల కట్టలతో కట్టిన గంతలలో ఆంతర్యం ఏమిటి. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక్క చీరాల పర్చూరు నియోజకవర్గంలోనే దాదాపు500 మందికి పైగా ఎమ్మార్ సిబ్బంది పని చేస్తున్నారంటే రోజు ఎన్ని లక్షలు రూపాయల దందా నడుపుతున్నారనేది అర్థమవుతోంది. అధికారుల చర్యలు ఎలా ఉంటాయో చూడాలి.

8_8.qxd 3/1/2026 12:24 AM Page 1



## ఘనంగా రెండో రోజు జరుగుతున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు






**సంతనూతలపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు రెండవ రోజు శనివారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుంటూరుకు చెందినవేదపండితులు నల్లూరిజగదీష్ కుమారా చార్యులు బృందం ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 27న ప్రారంభమైన ఈ వేడుకలు మార్చి 2వ తేదీ వరకు జరుగుతున్నాయి. మార్చి ఒకటి ఆదివారం నాడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతున్నాయి. ఈ కళ్యాణ మహోత్సవంకు ఉభయ దాతలుగా అనువాల శెట్టి చెంచురత్నం, కమల కుమారి కుటుంబీకులు వ్యవహరిస్తున్నారు. ఆమె అర్చకులు అజయ్‌బాబు చార్యులు ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్‌కు శిఘాకొల్లి సుబ్బారావు కుటుంబీకులు ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను బహుకరించారు. శనివారం నాడు ధ్వజారోహణం, ఉత్సవ మూర్తులకు స్వపన తిరుమంజనం, వేడుకలు నిర్వహించారు. వీటికి ఉపయోగిదాతలుగా గ్రందె సంజీవరావు, సుగుణ కుటుంబీకులు వ్యవహారించారు. శనివారం రాత్రి యాగశాల వైదిక కార్యక్రమాలను దీపాల అలంకరణ సేవ, ఊంజల సేవ వేడుకలు ఘనంగా జరిగాయి. వీటికి ఉభయ దాతలుగా గ్రందే శరత్‌బాబు, వెంకటలక్ష్మీ,కుటుంబీకులు వ్యవహారించారు. తదుపరి శేషవాహనం గ్రామోత్సవ వేడుకలు నిర్వహించారు. వీటికి ఉభయ దాతలుగా మట్టా వెంకట మురళీకృష్ణ, వెంకట రాధాకుమారి కుటుంబీకులు వ్యవహారించారు. ఈ వేడుకలు సంతనూతలపాడులో ఒక పండుగ వతావరణంలో జరుగుతున్నాయి. ఆదివారం నాడు వేద పండితులు నల్లూరి జగదీష్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నాలుగు రోజులు పాటు ఈ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం నాడు శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవం తదుపరి మధ్యాహ్నం భారీ ఎత్తున వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహిస్తున్నారు. శనివారంనాడు మధ్యాహ్నం స్వామివారికి ప్రత్యేక పూజలు తదుపరి అన్నదాన వేడుకలు నిర్వహించారు.

## కంచర్లవారిపల్లిలో సైన్స్ దినోత్సవ వేడుకలు



**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయసైన్స్ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు సి.విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్టాల్స్ ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు గురు ప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని కుట్టు యంత్రం ఆవిష్కర్త విలియం హోవేకు నివాళులర్పించారు. విద్యార్థులు శాస్త్రంపై ఆసక్తి పెంపొందించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.

## 38 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు.. టౌన్ ప్లానింగ్ అధికారి సువర్ణకుమార్‌కు సన్మానం



**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా 38 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన చేబ్రోలు బాబు సువర్ణకుమార్‌కు శనివారం ఘనంగా వీడ్కోలు సభ ఒంగోలు బస్టాండ్‌లోని షాదిఖానాలో నిర్వహించారు. పట్టణాభివృద్ధి రంగంలో ఆయన చేసిన సేవలను అభినందిస్తూ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆయనను సన్మానించారు. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, తెనాలి, కనిగిరి ప్రాంతాల్లో విధులు నిర్వహించిన సువర్ణకుమార్ తన సేవా కాలమంతా ప్రజాహితానికే ప్రాధాన్యం ఇచ్చారు. నిర్మాణ అనుమతులు, పట్టణ ప్రణాళిక, రహదారి విస్తరణలు, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంత దూరమైనా వెళ్లి సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందని సభికులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సువర్ణ కుమార్ సేవలు మున్సిపల్ పరిపాలనలో ఆదర్శప్రాయమని కొనియాడారు. కనిగిరి పట్టణాభివృద్ధిలో ఆయన పాత్ర హర్షించే విషయమని అన్నారు. ఆర్‌డీడీ మధు, మున్సిపల్ కమీషనర్ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, అడ్వకేట్ రామారావు, ఏఈ కోటేశ్వరరావు, మాధవరావు, మెప్మా సీఈఓ రమణమ్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది కనిగిరి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని సువర్ణ కుమార్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించి ఆయన సేవలను ప్రశంసించారు.

### పెన్షన్ పంపిణీలో పారదర్శకత...లబ్దిదారుల ఇంటికే ఎన్టీఆర్ భరోసా



**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
ఏ ఆధారం లేని అర్హులైన ప్రతి ఒక్కరికి నిరుపేద వృద్దులు, వితంతువులు, వికలాంగుల జీవితాలకు ఎన్టీఆర్ పెన్షన్ పథకం భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో పెన్షన్లను పంపిణీ చేస్తూ లబ్దిదారులతో మమేకమై స్థానిక సమస్యలను తాగునీరు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, సైడు కాలువలు నిర్వహణ తీరు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తెలుసుకున్నారు. ప్రభుత్వం పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, సెలవు దినాలు సందర్భంలో ఒక రోజు ముందుగానే పెన్షన్ మొత్తాన్ని లబ్దిదారుల ఇంటికే వెళ్లి నేరుగా అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ విధానం వల్ల లబ్దిదారులను ప్రత్యక్షంగా కలుసుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించవచ్చని అన్నారు. తెల్లవార ప్రజలకు మేలు చేసేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. పెన్షన్‌ను ఇంటి వద్ద అందుకోవడం సౌకర్యంగా ఉందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు బీఎల్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి, కమీషనర్ పర్వతనేని శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మాజీ కౌన్సిలర్ బుల్లా బాల బాబు, తమ్మినేని వెంకటరెడ్డి, నాగార్జున యాదవ్, యువ రాజు, నరసయ్య నాయుడు, గంగవపు నాగిరెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి, షేక్ రెహమాన్, అప్సర శ్రీనివాసులు, వెన్న శ్రీనివాస్‌రెడ్డి, ఐవీ నారాయణ, పెన్నా వెంకటేశ్వర్లు, గుడిపాటి ఖాదర్, కొల్లూరి శ్రీనివాసులు, గడ్డం కోటేశ్వరరావు, కొబ్బరిబొండాల సుబ్బారావు, బి.రామ సుబ్బారెడ్డి, కనమర్ల కృష్ణారెడ్డి, మూలే చిన్న బ్రహ్మారెడ్డి, కేవీఎస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శిగా సంగరాజు సాయి మనోజ్ నియామకం




**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ అధ్యక్షతన శనివారం విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 13మందిని వివిధ హోదాల్లో జాతీయ స్థాయిలో నియమించారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణానికి చెందిన సంగరాజు సాయి మనోజ్‌ను జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శిగా నియమించారు. నియామకంపై స్పందించిన సాయి మనోజ్, బ్రాహ్మణ యువతను రాజకీయ, సామాజిక ఆర్థిక రంగాల్లో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన ఏబీబీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు రవి కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో కనిగిరి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## సింగరకొండ తిరునాళ్ళకు ప్రత్యేక లడ్డు ఏర్పాటు

- తిరుపతి నుండి లడ్డు తయారీదారులు సింగరకొండకు రాక
- తిరునాళ్ళ రోజున స్వామి వారి గర్భగుడి దర్శనం చేసిన వారికి ఉచితంగా లడ్డు
- కౌంటర్‌లోను ప్రత్యేక లడ్డుల అమ్మకం
- లడ్డు విషయమై అధికారులతో సమీక్షించిన మంత్రి గొట్టిపాటి




**అద్దంకి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ సందర్భంగా ప్రసాదంగా స్వామి వారి ఆలయంలో అమ్మకాలు నిర్వహించడంతో పాటు, భక్తులు స్వామి వారి గర్భగుడి దర్శనం చేసుకునేవారికి ఉచితంగా ఒక లడ్డును అందజేసేందుకు,ఆలయ అధికారులు, పాలకమండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీ దారులను కొందరిని సింగరకొండకు పిలిపించి, గత రెండు మూడు రోజులుగా లడ్డు తయారీ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిపై ఎప్పటికప్పుడు అధికారులు, పాలకమండలి సభ్యులు పరిశీలిస్తూ వాటి నాణ్యత, రుచి, లాంటి వాటిపై సమీక్షించుకుంటున్నారు. 71వ వార్షిక తిరునాళ్ళ శనివారం లాంఛనంగా వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య, సింగరకొండ తిరునాళ్ళ ప్రారంభమైయింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ తిరునాళ్ళ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక లడ్డు తయారీ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై ఆయన స్పందిస్తూ లడ్డు తయారీ విషయంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరునాళ్ళ సమయంలో కాక, మిగతా సమయాలలో కూడ సింగరకొండలో ప్రత్యేక లడ్డుని వినియోగించాలని మంత్రి సూచించారు.

## ఏల్చూరులో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

- పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సంతమాగులూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
అద్దంకి నియోజక వర్గంలోని, సంతమాగులూరు మండలం, ఏల్చూరు గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తో కలసి ఫించన్ నగదును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం పట్ల అవ్వా తాతలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి నెలా పెన్షన్లను ఠంచనుగా ఇస్తున్న కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలను లోతుగా అధ్యాయనం చేసిన ప్రేమ్‌చంద్



**అద్దంకి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**
సృజన సాహిత్య సమావేశం శనివారం శ్రీ కాళికా సమేత కమలేశ్వర స్వామి ఆలయంలో జరిగింది. ముందుగా సరస్వతి మాత పూజ తర్వాత ప్రముఖ రచయిత్రి యనమండ్ర వరలక్ష్మి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, ప్రేమ్ చంద్ గురించిమాట్లాడుతూ ప్రేమ్ చంద్ తన రచనలు లో సామాజిక సమస్యలపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజల జీవితంలోకి లోతుగా వెళ్లి అక్కడ కష్టాలు, అప్పులబాధలు, కుల వ్యవస్థ లాంటి వాటిని చాలా ధైర్యంగా చూపించారు. ముఖ్యంగా ఆయన ప్రతి అక్షరంలోనూ మనిషి పట్ల సానుభూతి కనిపిస్తుంది. మున్షి ప్రేమ్ చంద్ జీవితం వ్యక్తిత్వం సాహిత్యం గురించి హిందీ అధ్యాపకులు ధర్మవరపు శ్రావణ్ కుమార్ ఉపన్యసించారు. ప్రేమ్చంద్ గొప్ప నవల గోదాన్ వారి అద్భుతమైన కథలు సద్గతి, ఈద్గా, బూడి కాకి, కఫన్, పంచ్ పరమేశ్వర్ లాంటి గొప్ప కథల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమనేని వెంకట రావు, జ్యోతి చంద్రమోళి, ఉబ్బా దేవపాలన, కోటేశ్వరరావు, పాపారావు,శేషారెడ్డి ఆర్టిస్ట్ బాలు, మస్తాన్ మాస్టారు , ఆర్. వి. రాఘవ రావు, నిమ్మగడ్డ నాగేశ్వరరావు, చిరంజీవి, ఆచారి, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

- విధ్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**సంతమాగులూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
నాణ్యమైన విద్యతోనే ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ఏల్చూరులో శనివారం వివిధ కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఏల్చూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 454 మంది విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణి చేశారు. సమావేశం లో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 8 వేల మంది విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ పూర్తి చేశామన్నారు. మార్చి నెలాఖరు నాటికి సిఎస్‌ఆర్ నిధులు, దాతల సాయంతో మరో 3 వేల సైకిళ్లను విద్యార్థులకు అందిస్తామన్నారు. దూరాభారం, వ్యయ ప్రయాసల వలన విద్యార్థులు ఎవరూ పాఠశాల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే సమయానికి అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ సైకిళ్లను అందిస్తామని మంత్రి రవికుమార్ తెలిపారు. నాణ్యమైన పాఠశాల విద్యతోనే భావి తరాలు బాగుపడతాయన్న సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. చదువుల్లో రాజకీయం ఉండకూడదనే పార్టీ గుర్తులు లేకుండా, విద్యార్థులకు బ్యాగ్ లు, పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా మెగా డీఎస్సీ ద్వారా ఒకేసారి 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2 న విజయవాడలో అంగన్‌వాడీ వర్కర్స్ మహాదర్నా



**అద్దంకి , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
మార్చి 2 చలో విజయవాడ అంగన్వాడి వర్కర్స్ మహాధర్నా ను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపు నిచ్చారు. అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ లకు కనీస వేతనం 26, వేలు రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న హెల్పర్ ప్రమోషన్లకు నిర్దిష్ట గైడ్లైన్స్ రూపొందించాలని, మే నెల వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలని, ఉచిత గ్యాస్ సఫల చేయాలని అనేక డిమాండ్ల పరిష్కారం కోసం మార్చి రెండవ తేదీ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పిలుపులో భాగంగా అందరూ విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నాలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం కలవకూరు సెక్టార్ అంగన్వాడి సమావేశంలో పాల్గొని అంగన్వాడీ వర్కర్స్ పై అధికారులు వేధింపులు, మానసిక ఒత్తిడులు వెంటనే విరమించుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. గత సమ్మె కాలంలో ప్రతిపక్షంలో ఉండి అంగన్వాడీలకు మద్దతు తెలియజేస్తూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీలు మేరకు కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం ఈ బడ్జెట్లో అంగన్వాడీలకు వేతనాలు పెంపు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ మార్చి రెండో తేదీ జరగనున్న మహాధర్నాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి నాగేశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టార్ నాయకులు భాగ్యలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## లాంఛనంగా ప్రారంభమైన సింగరకొండ తిరునాళ్ళ

- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి
- ప్రత్యేక పూజలలో పాల్గొన్న మంత్రి






**అద్దంకి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్ల 71వ వార్షిక తిరునాళ్ళ ఉత్సవం శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఆలయం వద్ద మంత్రికి ఆలయ మర్యాదలతో పాలకమండలి, అధికారులు, సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గణపతిపూజ, అఖండ దీపస్థాపన, మండపారాధన, జీవధ్వజపూజతోపాటు జ్యోతి ప్రజ్వలన, పట్టు వస్త్ర సమర్పణ కార్యక్రమాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజారోహణ పూజా కార్యక్రమాలను మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక విభాగాల నుంచి, ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో మంత్రితో పాటు ఎసి తిమ్మానాయుడు, పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, పాలకమండలి సభ్యులు ఎ.కోటేశ్వరమ్మ, బి.చంద్రశేఖర్, నూతి ప్రసాద్, మద్దా సునీత, వెంకటనారాయణమ్మ, వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, నాగమ్మ, సురేష్‌బాబు, సుబ్బారావుతోపాటు వేదపండితులు, స్థానిక నేతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో తిరునాళ్ళ పూజలు ప్రారంభం

- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి
- దాతలచే నిర్మించిన రెండు రూములను ప్రారంభించిన మంత్రి




**అద్దంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
సింగరకొండ పైవెంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో శనివారం తిరునాళ్ళ ఉత్సవ పూజా కార్యక్రమాలలో రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను మంత్రి సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఆలయ సమీపంలో 5లక్షల రూపాయల వ్యయంతో ఒంగోలుకు చెందిన దాతలు నిర్మించిన రెండు రూములను మంత్రి ప్రారంభించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, ఈఓ మద్దినేని శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు మంగమూరి సురేష్, కె.కోటేశ్వరమ్మ, ఆర్ ఆదిలక్ష్మి, సిహెచ్ వెంకటరమణ, కె. లక్ష్మీ ప్రసూన, బి.సరిత,ఎ. ఆదిలక్ష్మి, డి.రామాంజనేయులుపాటు స్థానిక నేతలు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కళా, సేవ రంగాలలో మన్నం త్రిమూర్తులు, శ్రీకాంత్‌లకు పురస్కారాలు




**అద్దంకి ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
కిమ్స్ మెడికల్ కాలేజీ అమలాపురం, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ రాజమహేంద్రవరం వారి జిజియు చాన్సులర్, అండ్ కిమ్స్ చైర్మన్ అయిన కెవివి సత్యనారాయణ ( చైతన్య రాజు ) నిర్వహణలో కిమ్స్ మెడికల్ కాలేజీ అమలాపురం ఆవరణ నందు శనివారం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు గౌరవ పురస్కారాలతో గౌరవించింది. ఈ కార్యక్రమంలో చైతన్య రాజు కుమారులు శశివర్మ, రవికిరణ్ వర్మ ప్రధాన నిర్వహణ బాధ్యత తీసుకున్నారు. సేవారంగంలో విశిష్ట సేవలందిస్తున్న మన్నం త్రిమూర్తులను, కళా రంగంలో గోవాడ శ్రీకాంత్‌లను మూడో ప్రపంచ తెలుగు మహాసభలలో అమలాపురంలోగౌరవంగా ఇరువురిని పెద్దల వేదికపై ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్సీ చైర్మన్ మోషన్రాజు, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు, ఒరిస్సా గవర్నర్ ఖమ్మంపాటి హరిబాబు, నగేష్ వర్మ,అనేకమంది పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు వివిధహోదాలలో ఎంతమంది ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాషను ఐదవ తరగతి వరకు విధిగా తెలుగు భాషలోనే అన్ని స్కూల్సో బోధన చేయాలని, ఇంటర్మీడియట్ వరకు తెలుగు భాష ఒక సబ్జెక్టు కంపల్సరీ చేయాలని, డిగ్రీ వరకు తెలుగు భాషలోనే చదివిన విద్యార్థిని విద్యార్థులకు 10 మార్క్స్ కు అదనంగా వారికి కల్పించాలని ఈ తెలుగు మహాసభలలో తీర్మానించినారు.

### సింగరకొండలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని అవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



**అద్దంకి , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
శింగరకొండపాలెంలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన ఆలోచనలు, ప్రజాహితం కోసం చేసిన సేవలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాకతీయ సేవా సమితి పెద్దలు పాల్గొని ఎన్టీఆర్‌కి నివాళులు అర్పించారు.

## ఎస్సై శివరామకృష్ణకు పత్తిపాటి పరామర్శ



**బల్లికురవ , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
ఎడ్లపాడు ఎస్ఐ తాళ్లూరి శివరామకృష్ణను చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పుల్లారావు శనివారం రాత్రి పరామర్శించారు. శివరామకృష్ణ తండ్రి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన దశదిన కర్మ జరగనుంది. ఈ సందర్భంగా హనుమంతరావు చిత్రపటానికి పూలమాలవేసి పత్తిపాటి ఘనంగా నివాళులర్పించారు. శివరామకృష్ణ తల్లి సీతమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ఒంగోలులో జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

- దద్దాల, కస్తూరిరెడ్డి హాజరు



**కనిగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
ఒంగోలులో శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ స్టాండింగ్‌కమిటీ సమావేశంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, హనుమంతునిపాడు జడ్పీటీసీ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. అలాగే కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి కూడా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా అభివృద్ధి పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అవసరాలపై వారు ప్రస్తావించినట్లు తెలిసింది. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

**అద్దంకి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
'అద్దంకి రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు ర్యాలీ గర్ల్స్ హైస్కూల్ నుండి ప్రారంభమై, గాంధీ బొమ్మ సెంటర్, భవానీ సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్ మీదుగాబంగ్లారోడ్ వరకు జరుగుతుంది. ఈ ర్యాలీకి హాజరయ్యే వారికొరకు కొన్ని సంస్థల వారు టీషర్ట్స్ ఇవ్వడం జరుగుతుంది. మార్గ మధ్యలో,గాంధీ బొమ్మ సెంటర్‌లో, మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్య విగ్రహాల, కామేశ్వర స్వామి గుడి వద్ద ఎర్రన విగ్రహానికి, పాత బస్టాండ్ సెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పుర ప్రముఖులచే, పూలమాలలు వెయ్యబడును. ఈ కార్యక్రమానికి కావలసిన, మంచినీరు, ప్రథమ చికిత్సకు అంబులెన్స్, వంటి ఏర్పాట్లు నిర్వాహకులు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

